ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సహకార శాఖ

| | |
|---|---|
| నుండి,<br>శ్రీ బి .నగేష్.<br>ఎం.ఎ.,బి.ఇడి.,హెచ్.డి.సి.యం,<br>జిల్లా సహకార అధికారి(FAC),<br>శ్రీకాకుళం. | శ్రీయుత సహకార కమీషనర్,<br>మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్,<br>ఆంధ్ర ప్రదేశ్,<br>గుంటూరు |

అయ్యా !

విషయం: సహకార శాఖ – శ్రీకాకుళం జిల్లా - IYC-2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)- జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట- ఏడాది పొడవునా నెల వారీగా కార్య చరణ ప్రణాళిక – April – 2025 – కార్యక్రమ నివేదిక -సమర్పించుట - గురించి.

సూచిక: 1)శ్రీ సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారి File No: AGC06/13034/5/2025-PAC SEC CCRCS, Dated: 20.01.2025.
2)IYC- 2025 కమిటీ తే 17.04.2025 ది.

*****

పై విషయము మరియు సూచికలను పరిశీలించవలసినదిగా కోరడమైనది.

సూచిక 1 లో శ్రీయుత సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు వారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భముగా సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను IYC -2025 కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ వారి ఆమోదము తీసుకోమని సూచనలు ఇచ్చియున్నారు.

సూచిక 2 లో జిల్లా కలెక్టర్ మరియు IYC -2025 చైర్మన్, శ్రీకాకుళం వారు సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను IYC -2025 కమిటీ ద్వారా ఆమోదించియున్నారు.

**<u>అంతర్జాతీయ సహకార సంవత్సరం(IYC)-2025, ఏప్రిల్ నెలలో ఈ క్రింది కార్యక్రమములు జరిగినవి:</u>**

అంతర్జాతీయ సహకార సంవత్సరం(IYC)-2025 సందర్భంగా , ఏప్రిల్ 30 తేది న జిల్లా సహకార అధికారి , శ్రీకాకుళం మరియు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., శ్రీకాకుళం వారి సంయుక్త ఆద్వర్యములో రక్తదాన శిభిరం జరిగినది.

దండి వీది లోని బ్యాంకు ప్రదాన కార్యాలయములో నిర్వహించిన ఈ శిభిరం లో సుమారు 50 మంది సభ్యులు స్వచ్చందంగా పాల్గొని రక్తదానం చేసియున్నారు. ఈ శిభిరం లో డివిజనల్ సహకార అధికారి శ్రీకాకుళం మరియు టెక్కలి వారు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు CEO గారు పాల్గొని రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసియున్నారు.ఈ కార్యక్రమము యొక్క ఫోటో లు ఈ క్రింద జత చేసియున్నాము.


ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, శ్రీకాకుళం
International Year
2025 of Cooperatives
Cooperatives Build a Better World


ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు, శ్రీకాకుళం
సహకార రంగ ఉద్యోగులచే
International Year
2025 of Cooperatives

# రక్తదానం చేసి స్ఫూర్తి నింపారు



(చైతన్యదీపిక- శ్రీకాకుళం)

ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ ఇయర్ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్ర సహకారంతో నిర్వహించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఉద్యోగులు, సహకార సంఘముల ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేశారని, పురుషులకు ధీటుగా, స్త్రీలు ముందుకువచ్చి రక్తదానంచేసి అందరిలో స్ఫూర్తినింపారని బ్యాంకు అధికారులు తెలిపారు. ముఖ్యంగా నగరంలో రక్త కొరతకారణంగా, ఒక మంచి కార్యక్రమం చెయ్యాలనే ఉద్దేశ్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. రెడ్ క్రాస్ సెక్రటరీ బలివాడ. మల్లేశ్వర రావు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ ఇయర్ సందర్భంగా రక్తదానం చెయ్యటం హర్షణీయమని, వేసవిలో రక్తనిల్వాలు తక్కువ ఉంటాయని, సామాజిక బాధ్యతతో ఆలోచించి రక్తదానం చెయ్యటయేకాకుండా, స్త్రీలు కూడా మానవతా దృక్పధంతో అలోచించి రక్తదానం చేయడం మాటలకందని విషయమన్నారు. ఇప్పటీ వరకు సుమారు వంద మంది ఉద్యోగులు రక్తదానం చేశారని రెడ్ క్రాస్ తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి అధికార ఉద్యోగులు, రక్తదాతలు, రెడ్ క్రాస్ జాతీయ యువజన అవార్డ్సు గ్రహీత పెంకి. చైతన్య, పీఆర్వో సత్యన్నారాయణ, శాశ్వత సభ్యులు బి. చిన్మయ రావు, ఎపిఆర్వో నంది. ఉమా శంకర్, బి. జగదీశ్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం(IYC)-2025 సందర్భంగా , ఏప్రిల్ ,2025 నందు జిల్లా లో జరిపిన కార్యాచరణ ప్రణాళికకు సంబందించిన ఫొటోస్ మరియు పేపర్ క్లిప్పింగ్ ను తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

మీ విశ్వాసనీయమైన
బి.నగేష్
జిల్లా సహకార అధికారి(FAC),,
శ్రీకాకుళం.

Digitally Signed by Buddepu Nagesh
Date: 03-05-2025 15:59:36
Reason: Approved

Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

# సహకారంలో సమన్వయం అవసరం

## ■ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

(ఆంధ్రప్రభ బ్యూరో)
శ్రీకాకుళం, ఏప్రిల్ 17 : సహకార రంగాన్ని బలోపేతం చేయాలంటే అన్ని శాఖల సమన్వయం అవసరమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. గురువారం సాయంత్రం ఆయన జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా 12 విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్రం ప్రకటించిన సహకార నామ సంవత్సరం కార్యక్రమాల అమలుపై



కార్యాచరణను రూపొందించాలనే ఉద్దేశంతో ఈ సమీక్ష జరిగింది. ప్రతి నెల ప్రత్యేక కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ■ మిగతా 2 లో

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

## ■ మొదటిపేజీ తరువాయి

జిల్లాలో నెలనెలా సహకార రంగంపై అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు, రికవరీ డ్రైవ్‌లు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పీఏసీఎస్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు సహకార శ్రేణుల మధ్య అవగాహన పెంపుపై దృష్టిసారించాలన్నారు.

విధివిధాలుగా సేవల విస్తరణపై చర్చ...

రైతులకు, చిన్న వ్యాపారులకు, మహిళా సంఘాలకు అందే రుణ సౌకర్యాలు, డ్రాయింగ్ లిమిట్ల పెంపు, మద్దతు ధరలపై సమాచార ప్రచారం వంటి అంశాలపై శాఖల సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి నాగేష్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రాజా, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి. ఆహార, పౌర సరఫరాల శాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, డీసీసీబీ మేనేజింగ్ డైరెక్టర్, నాబార్డ్ డిడిఎమ్, ఎస్బీఐ ప్రతినిధి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

18/04/2025 | Srikakulam | Page : 2
Source : https://epaper.prabhanews.com

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# 'సహకార'ంలో సమన్వయం అవసరం

## కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

సహకార రంగాన్ని బలోపేతం చేయాలంటే అన్నిశాఖల సమన్వయం అవసరమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కలెక్టరేట్‌లో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా 12 విభాగాల అధికారులతో గురువారం సమీక్షించారు. కేంద్రం ప్రకటించిన సహకార నామ సంవత్సరం కార్యక్రమాల అమలుపై కార్యాచరణను రూపొందించాలనే ఉద్దేశంతో సమీక్షించామన్నారు. ప్రతినెలా ప్రత్యేక కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో సహకార రంగంపై అవగాహనా కార్యక్రమాలు, శిక్షణలు, రికవరీ డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. పిఎసిఎస్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సహకార శ్రేణుల మధ్య అవగాహన పెంపుపై దృష్టిసారించాలన్నారు.

### సేవల విస్తరణపై చర్చ

రైతులకు, చిన్నవ్యాపారులకు, మహిళా సంఘాలకు అందే రుణ సౌకర్యాలు, డ్రాయింగ్ లిమిట్ల పెంపు, మద్దతు ధరలపై సమాచార ప్రచారం వంటి అంశాలపై శాఖల సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి నగేష్, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీధర్‌రాజా, వ్యవసాయశాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి. ఆహార, పౌర సరఫరాలశాఖ, పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ, డిసిసిబి మేనేజింగ్ డైరెక్టర్, నాబార్డు డిడిఎం, ఎఫ్‌సిఐ అధికారులు పాల్గొన్నారు.

Date: 2025-04-18, Edition:Srikakulam, Pg.No: 1
Source: https://epaper.prajasakti.com

# సహకార రంగాన్ని బలోపేతం చేయాలి

● కలెక్టర్ స్వప్నిల్ దినకర్

శ్రీకాకుళం కలెక్టరేట్, ఏప్రిల్ 17(ఆంధ్రజ్యోతి): సహకార రంగం బలోపేతానికి అన్ని శాఖల సమన్వయం అవసరమని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. గురువారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా 12 విభాగాల అధిపతులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సహకార నామ సంవత్సరం కార్యక్రమాల అమలుపై కార్యాచరణను రూపొందించాలని సూచించారు. 'ప్రజల భాగస్వామ్యంతో జిల్లాలో ప్రతినెలా సహకార రంగంపై అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు, రికవరీ డ్రైవ్‌లు నిర్వహించాలి. పీఏసీఎస్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సహకార శ్రేణుల మధ్య అవగాహన పెంపుపై దృష్టి సారించాలి. రైతులకు, చిరు వ్యాపారులకు, మహిళా సంఘాలకు అందే రుణ సౌకర్యాలు, డ్రాయింగ్ లిమిట్స్ పెంపు, మద్దతు ధరలు తదితర అంశాలపై శాఖల సమన్వయంతో కార్యాచరణ రూపొందించాల'ని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి నగేష్, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజా, వ్యవసాయధికారి త్రినాథస్వామి, ఆహార, పౌరసరఫరాల శాఖ, పశు సంవర్థక శాఖ, మత్స్యశాఖ, డీసీసీబీ ఎండీ, నాబార్డు డీడీఎం, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ సహకార సంవత్సరములో బాగంగా పార్వతీపురం మన్యం జిల్లా శివరాంపురం PACS లో నిర్వహించిన వైద్య శిబిరం పై నివేదిక :**

ఐక్యరాజ్య సమితి వారు, 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా (Inter National Year of Cooperatives-IYC-2025) ప్రకటించియున్నందున ఇందులో భాగముగా సహకార సంఘాల ఆవస్యకత మరియు, సహకార సంఘాల వల్ల ప్రజలకు అందజేయుచున్న ఆర్థిక పరమైన మరియు సాంఘిక పరమైన సేవలుకు సంభందించి వివిద రకాల కార్యక్రమాలు అనగా అవగాహన సదస్సులు, సహకార సంఘాల సభ్యులకు, పాలకవర్గాలకు, సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించి సహకార రంగాన్ని బలోపేతం చేయవలసినదిగా జిల్లా సహకార (District Cooperative Development Committee-DCDC) మరియు జిల్లా కలక్టరు, పార్వతిపురం మన్యం అభివృద్ధి గౌరవ పార్వతిపురం వారి అద్యక్ష్యతన తే 17-02-2025 ది న జరిగినది.







2025 వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరముగా ఐక్య రాజ్య సమితి వారు ప్రకటించినందున శివరాంపురం ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం వారి సౌజన్యముతో సామాజిక కార్యక్రమాలు అమలులో భాగముగా మరియు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో భాగముగా తేదీ 09-04-2025 నాడు Maharaja Institute of Medical Sciences(MIMS) వారి అద్వారయములో వారి యొక్క వైద్యులు చే మెగా హెల్త్ క్యాంప్ (ఆరోగ్య శిబిరం ) నిర్వహించి, హాజరైన

వారందరికీ ఉచిత వైద్య పరీక్షలు, నేత్ర పరీక్షలు నిర్వహించి, ఉచితంగా రక్త పోటు మరియు షుగర్ వ్యాది గ్రస్తులకు మందులు పంపిణీ చేయడం జరిగినది, అలాగే గుండె మరియు మూత్ర పిండాల వ్యాదులతో బాద పడుచున్నవారిని గుర్తించి వారిని మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రులను సందర్శించవలసనదిగా సూచించడమైనది.









MEDICAL CAMP


INTERNATIONAL YEAR OF COOPERATIVES - 2025
COOPERATIVE DEPARTMENT & DCCB VIZIANAGARAM
Parvathipuram Manyam Dist
2025
International Year
of Cooperatives
"HEALTH AND WELL BEING
THROUGH COOPARATIVES"



# శివరాంపురంలో మిమ్స్ వైద్యులచే ఆరోగ్య శిబిరం

సూర్యప్రతినిధి- సాలూరు

శివరాంపురంలో మిమ్స్ వైద్య బృందం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించినందున, సామాజిక సేవలో భాగంగా ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సామాజిక సేవలో భాగంగా సహకార సంఘముల ద్వారా బుధవారం మిమ్స్ వైద్య బృందం ద్వారా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేషెంట్లకు బిపి, షుగర్, నేత్రములు, గుండెకు సంబంధించిన ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయక అధికారి పి. శ్రీరామ్మూర్తి, టిసిసిబి సీఈవో సిహెచ్. ఉమామహేశ్వరరావు,సూపర్ అండి ఆర్ రమణమూర్తి, ఎస్ ఎస్ పద్మజ, డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ ఎస్. శంకర్రావులతో పాటు ఆ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



8:27 ⸱ 86%

Sakshi_Parvathip...

## వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**శివరాంపురం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్యశిబిరం**

**సాలూరు రూరల్:** మండలంలోని శివరాంపురం వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ మర్గదర్శకాల ప్రకారం సహకార సంఘాల సామాజిక సేవలో భాగంగా శివరాంపురం సహకార సంఘం ఆరోగ్య శిబిరం నిర్వహించింది. మిమ్స్ హాస్పిటల్ నెలిమర్ల వైద్య బృందం ఈ వైద్యబిరంలో వైద్య సేవలు అందించారు. రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ విజయనగరం సీఈఓ ఉమామహేశ్వరరావు, సూపరింటెండెంట్ రమణమూర్తి పాల్గొన్నారు.

Digitally Signed by P Srirama Murthy
Date: 24-05-2025 11:50:49
Reason: Approved

## అంతర్జాతీయ సహకార సంవత్సరం – ఏప్రిల్ నెల -2025 (IYG 2025)

అంతర్జాతీయ సహకార సంవత్సరం – **2025 (IYG 2025)** సందర్భంగా జిల్లా సహకార అధికారి, విజయనగరం ,విజయనగరం జిల్లా వారి పరిధిలో గల గజపతినగరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము మరియు నందిగాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములలో పెట్టిన చలివేంద్రం కార్యాక్రమం ప్రారంభము తే. **03. 04. 2025**దిన సంఘము నందు నిర్వహించినప్పటి దృశ్యములు.







(E-PACS)
PACS-


(E-PACS)
చలి వేంద్రం
PACS-


(E-PACS)
చలివేంద్రం
ప్రాథమిక వ్యవసాయ
సహకార పరపతి సంఘం లిమిటెడ్ - 197
PMKSY 2.0
iQOO Z9
03/29/2025, 12:14


ది నందిగాం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం. లి.నెం. U/490.నందిగాం.
OFFICE ROOM
(E - PACS)
చలి వేంద్రం

## 02. Clean and Green Programe

జిల్లా సహకార అధికారి, విజయనగరం ,విజయనగరం జిల్లా వారి పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల లో స్వచ్చ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) తే. 19.04.2025దిన సంఘము యొక్క స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు.










iQOO Z9
04/19/2025, 10:22





iQOO Z9
04/19/2025, 10:22


iQOO Z9
04/19/2025, 10:23






భోగాపురం M.NO.150
ఈ భవనము NCDC న్యూఢిల్లీ మరియు GOVT OF AP నిధులతో
ICD.P.PIA DCCB విజయనగరం వారిచే అధునీకరించ బడినది.
భోగాపురం


చింతాడ
17.4.1995
IFFCO

3. ఇంటెర్న్ షనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్ లో భాగంగా తే.24.4.2025 దిన విజయనగరం జిల్లా లో గల సబ్ డివిజినలు సహకార అధికారి, గజపతినగరం నందు జిల్లా సహకార అధికారి, విజయనగరం వారు మరియు డివిజినలు సహకార అధికారి, విజయనగరం వారి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీకి సంబంధించిన దృశ్యములు.







2025
PACS






APGVB
Super M
Bank of Baroda
2025



Apollo


Year

4. ఇంటెర్న్ షనల్ ఇయర్ ఆఫ్ కోఆపరేటివ్ లో భాగంగా తే.29.4.2025 దిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్, విజయనగరం వారి బ్యాంకు నందు జిల్లా సహకార ఆడిట్ అధికారి, విజయనగరం వారి ఆధ్వర్యంలో సంఘముల యొక్క ఆడిటర్లు మరియు ఛార్టర్డ్ అకౌంట్లతో e-PACS ఆడిట్ పై జరిగిన ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నకు సంబంధించిన దృశ్యములు.







PROFIT AND LOSS APPROPRIATION ACCOUNT
CASH AND BANK BALANCES
WORKING SHEET SHOWING DEPRECIATION ON FIXED ASSETS
TOTAL RISK WEIGHTED ASSETS






//అ.స.న //

సం /- పి .రమేష్
జిల్లా సహకార అధికారి,
విజయనగరం

సహాయక రిజిష్ట్రారు / పరపతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సహకార శాఖ

నుండి
టి . ప్రవీణ, M.A., HDCM.,
జిల్లా సహకార ఆధికారి ,
విశాఖపట్నం జిల్లా .

వరకు
శ్రీయుత సహకార కమిషనర్ మరియు సహకార సంఘంలా
రిజిస్ట్రార్, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ .

<u>రేఖ సంఖ్య 105 /2025 –సి (కూప్) తేది:22.04.2025</u>

<u>ఆర్యా,</u>

విషయము : సహకార శాఖ – IYC_2025 (అ0తర్జాతీయ సహకార సంవత్సరం 2025 ) – జిల్లా సహకార సంఘముల అబివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయి లో వేడుకలు నిర్వహించుట – ఏడాది పొడువునా నెల వారీగా కార్య చరణ ప్రణాళికా – April 2025 – కార్య క్రమ నివేధిక సమర్పించుట .

సూచిక - లేఖ ఆర్ సి నెంబర్ AGCO6-13034/5/2025 –PAC SEC-సహకార సంఘములు రిజిస్ట్రార్ వ్రరీ కార్యాలయము గుంటూరు , ఆంధ్ర ప్రదేశ్ తేదీ 21.01.2025.

&&&&&&&&

అ0తర్జాతీయ సహకార సంవత్సరం 2025 సంధర్బంగా సంవత్సరమంతట నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను జిల్లా కలెక్టర్ వారు ఆమొధించారు.

**<u>2025 – అ0తర్జాతీయ సహకార సంవత్సరం ఎప్రిల్ నెలలో క్రింద కర్యక్రమములు జరిగినవి:</u>**




అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సంధర్బంగా **<u>ఎప్రిల్</u>** నెల 2025 లో పురస్కరించుకుని కనకమహాలక్ష్మీ కోఆపరేటివే బ్యాంక్, మరియు **శ్రీమతి టి.ప్రవీణ, జాయింట్ రిజిస్ట్రార్ / జిల్లా సహకార అధికారి, విశాఖపట్నం జిల్లా** వారి సంయుక్త ఆధ్యర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది.





## ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత


కనకమాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉచిత వైద్య శిబిరంలో ప్రాంతీయ సహకార అధికారి దుర్గాప్రసాద్

## జమ్మూకాశ్మీర్‌లో వర్ష బీభత్సం

## ఏపీలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చేసింది

అక్కయ్యపాలెంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరంలో ఖాతాదారులతో పాటు చుట్టూ పక్కల నుంచి ప్రజలు, బ్యాంకు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొని ఉచిత కంటి, దంత, బీపీ, షుగర్, రక్త పరీక్షలు ఈ సీ జీ వంటి వైద్య పరీక్షలును నిర్వహించుకుంటున్నారు. దీనిలో ముఖ్యఅతిధిగా ప్రాంతీయ సహకార అధికారి దుర్గా ప్రసాద్, సహాయ సహకార అధికారిణీ డీ . సత్యశ్రీ , బ్యాంక్ వైస్ ఛైర్మన్ జి . రామకృష్ణ , డైరెక్టర్ బి . నాగేశ్వర రావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, ప్రస్తుతం తినే తిండి, వాతావరణం కారణంగా అనేక ఊహించని రోగాలు సంభవిస్తున్నాయి, కావున ఏప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకుని సకాలంలో మందులను వినియోగించాలని సూచించారు.





బ్యాంకు వైస్ ఛైర్మన్ జి.రామకృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే తాము తమ కుటుంబం సాఫీగా జీవనాన్ని సాగించగలరని చెప్పారు. తమ బ్యాంకు సేవ కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. శిబిరంలో పాల్గొన్న అధికారులకు వైద్య సిబ్బందికి మొక్కలను బహుకరించారు.





సహాయ సహకార అధికారిని డీ. సత్యశ్రీ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం గురించి ఆహుతిలందరికి వివరించారు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో సుమారు 450 పైగా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అంతేకాకుండా అనుభవజ్ఞులైన వైద్యులచే ఆహార నియమాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణదికారి కే శ్యామ్ కిషోర్, పినకిల్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ల వైద్యులు డాక్టర్ కృష్ణ సాయి, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ హారిక, డాక్టర్ రిషిత, డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ భార్గవి, డాక్టర్ సునీత సిబ్బంది సోమశేఖర్, సురేష్, సతీష్, ఇతర బ్యాంకు సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





అ0తర్జాతీయ సహకార సంవత్సరం 2025 లొ భాగంగా **ఎప్రిల్** 2025 నంధు జిల్లా లొ జరిపిన కార్యాచరణ ప్రణాళికలు, ఇతర కర్యక్రమలా సంబ0ధిత ఫోటోస్ మరియూ పేపర్ క్లిపింగ్లు ఇంధు జతపరిచి సమర్పి0చడమైనది .

ఇట్లు
సంతకం:టి. ప్రవీణ,
తమవిధేయురాలు
జిల్లా సహకార
అధికారి
విశాఖపట్నం

**Monthly activity reports on "IYC2025"**

**Division Name:** **Yelamanchili**

| S. No. | Month | Activity | Photos | Videos |
|---|---|---|---|---|
| 1 | Apr-25 | Conduct helth camps and community development programs involving best Good Fund on the eye of World Helth Day (April 7th ) to fulfill the one of the Cooperative Principle of Concern for Community Cooperatives utilizing common. |    | |

| | | | | |
|---|---|---|---|---|
| | | |  | |

District Cooperative Officer,
Anakapalli

## అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025(IYC-2025)సందర్భముగా తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నందు నిర్వహించబడిన కార్యక్రమాల వివరములు.

03/05/2025

అంతర్జాతీయ సహకార సంవత్సరం -2025(IYC-2025) నకు సంబంధించి, చేపట్టవలసిన IYC కాలెండర్ ను ది.04-02-2025 న జరిగిన DCDC మీటింగ్ నందు శ్రీయుత జిల్లా కలెక్టర్ తూర్పు గోదావరి జిల్లా వారు ఆమోదించియున్నారు. దీనిని సంబంధిత జిల్లా శాఖ అధికారులకు, సహకార శాఖ అధికారులకు తదుపరి చర్యలకొరకు పంపించడమైనది.

దీనిలో భాగముగా, గత ఏప్రిల్ , 2025 లో ప్రతిపాదించిన కార్యక్రమము ననుసరించి మహిళల ఆర్థిక అవసరాలలో Thrift మరియు Credit సహకార సంఘాల పాత్ర పై జిల్లా సమాఖ్య మరియు DRDA సిబ్బంది తో జిల్లా స్థాయిలో సెమినార్ ను ది 29.04.2025 వ తేదీ RSETI నందు నిర్వహించడం జరిగింది దినియంధు తూర్పు గోదావరి జిల్లా DRDA PD శ్రీ ఎన్ వి వి ఎస్. మూర్తి కార్యక్రమ సమన్వయ కర్త శ్రీ సంపత్ కుమార్ జిల్లా సమాఖ్య కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని అందరు APM లు CC లు పాల్గున్నారు. దీనికి అధ్యక్షత వహించిన డివిజనల్ సహకార అధికారి శ్రీ M.KANAKA DURGA REDDY గారు మాట్లాడుతూ జిల్లాలో 2 మహిళా మార్ట్ లు నల్లజర్ల మరియు నిడదవోలు నందు ఏర్పాటు చేశారని అవి చాలా చక్కగా నిర్వహించబడుతూ, కల్తీ నిరోదంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారని అదేస్పుర్తి తో అన్ని మండలాలలో మహిళా మార్ట్ ల ఏర్పాటుకు కృషి చేయాలని తెలియచేసియున్నారు, faculty member RCTC శ్రీ ఆదిమూలం వెంకటేశ్వర రావు గారు మాట్లాడుతూ సహకార సంఘాలు నిర్వహించవలసిన విధానాన్ని, బుక్స్ నిర్వహణ , సమావేశాల నిర్వహణ పై పలు సూచనలు ఇచ్చియున్నారు. జిల్లా సహకార అధికారి వారి కార్యాలయం నుండే జిల్లాలో మహిళల thrift &Credit సంఘాలు 1033 వరకు వున్నాయని అవి అన్నీ కూడా వార్షిక నివేదికలు సకాలంలో సమర్పించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ, ప్రతీ మండలంలో కూడా ఒక అధర్శవంతమయిన సంఘం ఏర్పడాలని సూచించడం జరిగినది . DRDA PD గారు మాట్లాడుతూ FPO లుగా కొత్తగా ఏర్పాటు అయిన సంఘాలు తగిన పాత్ర పోషిస్తూ రైతులకు అంధుబాటలో ఉంటూ జిల్లా వ్యవసాయబివృద్ధిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఇంకనూ అవకాశం వున్న చోట్ల కొత్త సంఘాలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చియున్నారు.







ది 30.04.2025 వ తేదీ జిల్లా సహకార అధికారి కార్యాలయము నందు రామదాసు సహకార శిక్షణా స౦స్థ, కో-పరేటివ్ బ్లడ్ దోనర్స్ మరియు వాలంటరీ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ సత్య సూర్య వాలంటరీ బ్లడ్ సెంటర్ & బ్లడ్ కంపోజెట్స్ , గౌతమి నేత్రాలయం, జిల్లా వైద్య ఆరోగ్య సంస్త తూర్పు గోదావరి జిల్లావారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగినది. దీని యందు సుమారు 30 మంది ఉచిత కంటి పరీక్షలను,45 మంది సాధారణ పరీక్షలను చేయించుకున్నారు. 12 మంది స్వచ్చందం గ రక్తదానం చేసారు. దిని యందు జల్ల సహకార అధికారి శ్రీ ఎం.జగన్నాథ రెడ్డి గరు, డివిజనల్ సహకార అధికారి రాజమహేంద్రవరం శ్రీ ఎం. కనకదుర్గ రెడ్డి గారు డివిజనల్ సహకార అధికారి కొవ్వురు శ్రీ వి. కృష్ణకాంత్ గారు, RCTC ప్రిన్సిపాల్ శ్రీ వి. శ్రీనివాస్ గారు మరియు జిల్లా లోని అన్ని సహకార కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.















M.jagannada Reddy

జిల్లా సహకార అధికారి (FAC),

తూర్పు గోదావరి జిల్లా,

రాజమహేంద్రవరం.

Digitally Signed by
M.jagannada Reddy
Date: 03-05-2025 12:47:52
Reason: Approved

ది. 10-04-2025 న అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో భాగంగా పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘము లి., పాలకోడేరు గ్రామములో రైతులు మరియు సంఘ సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది గ్రామీణ ఆరోగ్య పరముగా మండలములో ఉన్న ప్రజానీకానికి మెడికల్ కాంప్ పాలకోడేరు విశాల సహకార పరపతి సంఘము లి., పాలకోడేరు సంఘ ఆవరణలో శ్రీయుత గౌరవ కలెక్టర్ గారు అయిన శ్రీమతి C. నాగరాణి, ఐ.ఏ.ఎస్., మరియు జిల్లా సహకార అధికారి మరియు సంఘ సిబ్బంది వారి సమక్షములో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకూ నిర్వహించడమైనది.






ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

## కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - పాలకోడేరు

నేటి సమాజానికి దాతల సహకారం ఎంతో అవసరమని, పాలకోడేరు సహకార సంఘం దాతృత్వంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగారణి అన్నారు. ఇంటర్నేషనల్ కోపరేటివ్ ఇయర్ కార్యక్రమాల్లో భాగంగా పాలకోడేరు సహకార సంఘం సహకారంతో భీమవరం మదర్ నెస్ హస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు, డిఎల్‌సిఒ వెంకటేశ్వరరావు, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ ఆధికారి పివిఎల్ నరసింహరాజు కలెక్టర్ నాగరాణికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోపరేటివ్ పథకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వైద్యం ఎంతో ఖరీదైందని, ఈ నేపథ్యంలో పాలకోడేరు సొసైటీ అందిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. జిల్లా సహకార అధికారి నాగరాజు మాట్లాడుతూ సొసైటీల ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, దీనిలో భాగంగా శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం మదర్ నెస్ హస్పిటల్ కో ఫౌండర్లు మానస శ్రావ్య, వంశీ శివరామరాజు, మహిళలు, చంటి పిల్లల వైద్య నిపుణులు మాధురి, సందీప్, చైతన్య వర్మ, గోకుల్ నాథ్ వైద్య సేవలు అందజేసి 200 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగరాణిని సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కునదరాజు మురళీకృష్ణంరాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు, సర్పంచి ఇంజేటి మరియమ్మ లక్ష్మీపతి, నీటి సంఘం అధ్యక్షులు ఏడుకొండల రాజు, మోగల్లు బాబు, పాలకోడేరు క్షత్రియ సేవాసమితి, వాకర్స్ క్లబ్ సభ్యులు రాజా రాజశేఖర్‌రాజు, అర్జున్‌రాజు, గాదిరాజు కృష్ణంరాజు (హేచరీస్ బాబు), రామకృష్ణంరాజు, తహశీల్దార్ ఎస్.భారతి విజయలక్ష్మి, ఇఒపిఆర్‌డి రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి, నాయకులు బలరాం కృష్ణంరాజు, జి.సూర్యనారాయణరాజు, కమ్మిలి రాంబాబు, జి.రాంబాబు, పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జిల్లా సహకార అధికారి నాగారాజు, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి నరసింహరాజు

Date: 2025-04-11, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com



## ఉచిత వైద్య శిబిరాలు అభినందనీయం : కలెక్టర్

పాలకోడేరు, ఏప్రిల్ 10 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు ఉపయోగకరమైన ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ వదలవాడ నాగరాణి అన్నారు. అంతర్జాతీయ సహకార సంఘాల సంవత్సరం సందర్భంగా గురువారం పాలకోడేరు విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో మదర్‌నెస్ హాస్పిటల్, భీమవరం సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. జిల్లా సహకార సంఘం అధికారి నాగరాజు మాట్లాడుతూ ఈ శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా అందజేశామన్నారు. డాక్టర్ మాధురి, తహసీల్దార్ ఎన్.భారతివిజయలక్ష్మి, ఈవోపీఆర్‌డీ రాంప్రసాద్, డీఆర్‌కే వెంకటేశ్వరరావు, పీఏసీ కొండా ఫణికుమార్, సీఈవో పీవీఎల్ నరసింహరాజు, కునాథరాజు మురళీకృష్ణంరాజు, కొత్తపల్లి నాగరాజు, బలరామకృష్ణంరాజు, హేచరీబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగరాణి

2) ది. 16-04-2025 న అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో భాగంగా పాలకోడేరు గ్రామములో పశ్చిమ గోదావరి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యములో సెమినార్ నిర్వహించడమైనది. మహిళల అభివృద్ధికి సహకార సంఘముల తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకోవడం గురించి ఈ సెమినార్ లో చర్చించడమైనది. ఈ సెమినార్ నకు PD DRDA, President, జిల్లా మహిళా సమాఖ్య, మరియు జిల్లా సహకార అధికారి, కో-అపారేటివ్ ఎడ్యుకేషన్ ఇన్ స్ట్రక్టర్ మరియు ఇతర అధికారులు పాల్గొనడమైనది



ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

# మహిళల అభివృద్ధికి సహకార సంఘాల తోడ్పాటు

## జిల్లా సహకార అధికారి ఎన్.నాగరాజు

**పాలకోడేరు :** మహిళల అభివృద్ధికి సహకార సంఘాల తోడ్పాటు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా సహకార అధికారి ఎన్.నాగరాజు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాలకోడేరు మండల సమాఖ్య కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి అధ్యక్షతన జరిగిన జిల్లా సమాఖ్య సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సహకార సంఘానికి అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ మహిళలు అంతా ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, రాష్ట్ర సహకార యూనియన్ విద్యాధికారి భోజ రంగరాజు, మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

Date: 2025-04-26, Edition:West Godavari, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

## ఎన్.టి.ఆర్. జిల్లా

ఐక్యరాజ్యసమితి వారు 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరము ( International Year of Cooperatives -IYC - 2025) గా ప్రకటించి యున్నందున, ఇందులో భాగముగా సహకార సంఘాల ఆవశ్యకత మరియు సహకార సంఘాల వల్ల ప్రజలకు అందజేయుచున్న ఆర్థిక పరమైన మరియు సాంఘిక పరమైన సేవలకు సంబంధించి వివిధ రకాల కార్యక్రమాలు అనగా అవగాహన సదస్సులు సహకార సంఘాల సభ్యులకు, పాలక వర్గాలకు, సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించి సహకార సంఘాలను బలోపేతం చేయవలసినదిగా జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (District Cooperative Development Committee -DCDC) చైర్మన్ మరియు ఎన్.టి.ఆర్. జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన ది. 8.4.2025 వ తేదిన జరిగినది.

# ఏడాదంతా సహకార సంబరాలే

### ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళిక



కలెక్టర్ లక్ష్మీశ

**ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే :** ఈ ఏడాది (2025)ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది. సహకార స్ఫూర్తిని ప్రతిబింబించేలా వ్యూహాత్మక ప్రణాళికతో ఏడాదంతా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను సూచించారు. వీటి విజయవంతానికి సహకార, రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ తదితర భాగస్వామ్య పక్షాలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లా సహకార అభివృద్ధి కమిటీ (డీసీడీసీ) సమావేశాన్ని నగరంలోని కలెక్టరేట్ నుంచి మంగళవారం వర్చువల్‌గా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సుస్థిర అభివృద్ధి, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థ, సామాజిక-ఆర్థిక అసమానతలను రూపుమాపడం తదితర లక్ష్యాల సాధనలో సహకార రంగం పాత్ర, ప్రయోజనాలు తదితరాలను తెలియజేయాలని సూచించారు. సదస్సులు, ఎగ్జిబిషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు, ఆరోగ్య శిబిరాలు, కార్యశాలలు నిర్వహించాలని చెప్పారు. కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలను, జిల్లా స్థాయి కార్యశాలలు నిర్వహించాలని చెప్పారు.

### 99 పీఏసీఎస్‌ల్లో కంప్యూటరీకరణ పూర్తి

జిల్లాలో 131 పీఏసీఎస్‌లు ఉండగా, వీటిలో 99 కంప్యూటరీకరణ పూర్తయిందని కలెక్టర్ వెల్లడించారు. సహకార సంఘాల సభ్యులు 1,30,558 మంది ఉండగా, ఇప్పటి వరకు వీరిలో 79.87 శాతం మేర ఈ-కేవైసీ చేసినట్లు వివరించారు. సంఘాల ద్వారా నాలుగు పెట్రోలు బంకులు, 5 పీఎం భారతీయ జన ఔషధి కేంద్రాలు నడుస్తున్న క్రమంలో వీటి పురోగతిపై చర్చించారు. జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీనివాసరెడ్డి, కేడీసీసీబీ జీఎం రంగబాబు, మిల్క్ యూనియన్ ఏజీఎం సి.హెచ్.అన్వేష్, ఆప్కో సీఈవో కన్నమనాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి డి.ఎం.ఎఫ్.విజయకుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ఎం.హనుమంతరావు, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాసు, ఎఫ్‌సీఐ ప్రతినిధి రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ధ్రభుత్వం
సహకార శాఖ

నుండి

శ్రీమతి. ఎస్ .లక్ష్మి
ఎం.ఎ., .,హెచ్.డి.సి.యం,
జిల్లా సహకార అధికారి,
తిరుపతి.

వరకు

శ్రీయుత సహకార కమీషనర్,
మరియు సహకార సంఘాల రిజిష్ట్రార్,
ఆంధ్ర ప్రదేశ్,
గంటూరు

Rc.No.600-2023.C1, Dt.06.05.2025.

అయ్యా !

విషయం: సహకార శాఖ – తిరుపతి జిల్లా -IYC-2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)-జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా, జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట- ఏడాది పొడవునా, నెల వారీగా కార్యాచరణ ప్రణాళిక – ఏప్రిల్, 2025 – కార్యాచరణ నివేదిక - సమర్పించుట -గరించి.

సూచిక: 1) శ్రీ సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిష్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గంటూరు వారి File No: AGC06/13034/5/2025-PAC SEC CCRCS, Dated: 20.01.2025.
2) IYC-2025 తిరుపతి జిల్లా కమిటీ మినిట్స్ తేది 13-02-2025.

&&&&&

ఇందుమూలంగా సమర్పించునది ఏమనగా, సూచిక 1 నందు శ్రీయుత సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిష్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గంటూరు వారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా , సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యాచరణ ప్రణాళిక IYC -2025 జిల్లా స్థాయి కమిటీ ద్వారా, జిల్లా కలెక్టర్ వారి ఆమోదము తీసుకోమని సూచనలు ఇచ్చినారు.

సూచిక 2 నందు జిల్లా కలెక్టర్ మరియు IYC -2025 చైర్మెన్, తిరుపతి వారు సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యాచరణ ప్రణాళిక IYC -2025 కమిటీ ద్వారా ఆమోదించినారు.

.

అంతర్జాతీయ సహకార సంవతసరం(IYC)-2025, సందర్భంగా ఏప్రిల్ నెలలో ఈ క్రింది కార్యక్రమాలు జరిగినవి:

జిల్లాలోని తిరుపతి డివిజన్ పరిధిలో కాపుగున్నేరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం , కదూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, మరియు తంగెళ్ళ పాళ్ళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ప్రజలకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించడం జరిగింది.




➢ కాపుగున్నేరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం




➢ కదూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం







➢ తంగెళ్ళ పాళ్ళెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



➢ రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

జిల్లాలోని తిరుపతి డివిజన్ పరిధిలో Swachh Andhra – Swachh Diwas Programme నకు సంభందించి తంగెళ్ళ పాళ్యం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం , రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కురుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



- తంగెళ్ళ పాళ్యం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



- రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



- కురుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

అంతర్జాతీయ సహకార సంవత్సరం (IYC)-2025 , ఏప్రిల్ -2025 నందు తిరుపతి జిల్లా లో జరిగిన కార్యక్రమాలను తగు సమాచారం నిమిత్తం సమర్పిం చడమైనది .

మీ విశ్వాసనీయమైన
ఎస్ .లక్ష్మి
జిలా సహకార అధికారి,
తిరుపతి.

# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

## సహకార శాఖ

| | |
|---|---|
| నుండి | వరకు |
| శ్రీమతి. ఎస్.వి.నాగవర్ధన, | శ్రీయుత సహకార కమీషనర్ మరియు |
| B.Sc.(Agrl)., HDC,M., | సహకార సంఘముల రిజిస్ట్రారు |
| జిల్లా సహకార అధికారి | గుంటూరు |
| చిత్తూరు. | ఆంధ్ర ప్రదేశ్ |

**ఆర్.సి.నం. 55/2025 సి1, తేది . 09/05/2025**

అయ్యా,

విషయము : సహకార శాఖ-IYC-2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)- జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట- ఏడాది పొడవునా నెలవారిగా కార్యాచరణ ప్రణాళిక – ఏప్రిల్ 2025 – కార్యక్రమ నివేదిక సమర్పించుట

సూచిక : లేఖ ఆర్సి. నెం. AGC06-13034/5/2025 –PAC SEC-సహకార సంఘముల రిజిస్ట్రారు వారి కార్యాలయము, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ తేది:21.01.2025.

* * * * * *

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా చిత్తూరు కలెక్టరు & జిల్లా మెజిస్ట్రేట్ వారి కార్యాలయములో గౌరవ కలెక్టర్ గారి చేతుల మీదుగా 22.02.2025 న IYC-2025 లోగో ఆవిష్కరణ జరిగింది. చిత్తూరు జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో 2025 సంవత్సరంను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ 5 వ సమావేశం 22.02.2025 న జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్ అధ్యక్షతన జాయింట్ కలెక్టర్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖ, ఆరోగ్య శాఖ తదితర సభ్యులతో సమావేశం నిర్వహించారు. అందు 2025 సంవత్సరమంతటా నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను చర్చించి ఆమోదించారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా డిసెంబర్ 2025 వరకు రూపొందించిన ప్రతి కార్యక్రమం యొక్క నివేదికలు మరియు ఫోటోగ్రాఫులు మూల్యాంకనము, ప్రచారం కోసం డాక్యుమెంట్ చేయాలి అని ఆదేశించారు. అనంతరం కలెక్టరు & జిల్లా మెజిస్ట్రేట్ వారి ఆమోధం ప్రకారం ఏప్రల్ 2025 నెల కార్యాచరణ క్రిం ది విదముగా నిర్ణయించడమైనది.

| | | |
|---|---|---|
| April-25 | Set up of Chalivendram by PACS | CEOs of PACS |
| | Health camp at PACS | DM&HO, CEOs of PACS |
| | Village adoption by DCCB | CEO,DCCB |

# File No.COOP-PACS/1/2024-SI(C1)-DCOCTR

2025 - అంతర్జాతీయ సహకార సంవత్సరము ఏప్రల్ నెలలో క్రింది కార్య క్రమములు జరిగినవి. ఏప్రిల్ 7 వ తేదిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పెనుమూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములో Health Camp నిర్వహించడమైనది.

శ్రీయుత జిల్లా కలెక్టరు, చిత్తూరు వారు జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశము తేదీ 22.02.2025 నందు జిల్లా లోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములలో రైతులకు మంజూరు చేయు ఋణముల విషయముపై సహకార శాఖ సిబ్బంది, సహకార కేంద్ర బ్యాంక్ సిబ్బంది, రైతు సేవా కేంద్రముల ఇంచార్జీలు, రైతులు మరియు గ్రామ రెవెన్యూ అదికారుల సమక్షమములో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సదరు విషయమై జిల్లా సహకార శాఖాధికారి, చిత్తూరు వారు జిల్లా లోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములలో 23.04.2025 నుండి 25.04.2025 వరకు అవగాహన సదస్సులను నిర్వహించడానికి ఏర్పాట్లు చేసారు. అందులో భాగంగా 23.04.2025 తేదిన చిత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము, గంగాసాగరము, చిత్తూరు మండలము నందు జరిగిన అవగాహన కార్యక్రమమునకు జిల్లా సహకార శాఖాధికారి చిత్తూరు వారు, జాయింట్ డైరెక్టర్, వ్యవసాయ శాఖ వారు, సంఘము యొక్క పర్సన్-ఇంచార్జీ, సంఘము సూపర్వైసర్, గిరింపేట బ్రాంచ్ సహకార కేంద్ర బ్యాంక్ మేనేజరు, మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా కేంద్రముల ఇంచార్జీలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధముగా జిల్లా లోని అన్నిప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములలో 23.04.2025 నుండి 25.04.2025 వరకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సమావేశాలకు సహకార శాఖ సిబ్బంది, సహకార కేంద్ర బ్యాంక్ సిబ్బంది, రైతు సేవా కేంద్రముల ఇంచార్జీలు, రైతులు మరియు గ్రామ రెవెన్యూ అదికారుల సమక్షమములో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొని వివిధ రకాల రుణాల మంజూరు, CSC ద్వారా అందిస్తున్న సేవలను మరియు వ్యవసాయశాఖ వారి నుండి అందిస్తున్న ఇన్పుట్ సబ్సిడిలను, విత్తనాలు, ఎరువులను సభ్యులందరు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా సహకార అధికారి మరియు జిల్లా వ్యవసాయ అధికారి, చిత్తూరు వారు ఈ సంధర్భంగా తెలియచేసారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 లో భాగంగా ఏప్రల్ 2025 నందు జిల్లా లో జరిపిన కార్యాచరణ ప్రణాళికలు, స్వచ్ఛ-ఆంధ్ర మరియు స్వర్ణ -ఆంధ్ర ఇంకా ఇతర కార్యక్రమాల ఫోటోలు మరియు పేపర్ క్లిపింగ్లు ఇందు వెంట సమర్పించడమైనది.

ఇట్లు

తమ విధేయురాలు
S V Nagavardhana
జిల్లా సహకార అధికారి,
చిత్తూరు

నకలు శ్రీయుత జిల్లా కలెక్టరు, చిత్తూరు వారికి తగు సమాచార నిమిత్తము సమర్పించడమైనది.

నకలు శ్రీయుత మేనేజింగ్ డైరెక్టరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్, పోరంకి, పెనమలూర్ మండలము, కృష్ణ జిల్లా వారికి సమర్పించడమైనది.

Digitally Signed by S V
Nagavardhana
Date: 09-05-2025 14:24:54
Reason: Approved

ఏప్రిల్ 7 వ తేదిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సంధర్భంగా పెనుమూరు ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘములో Health Camp

ఆంధ్రప్రభ

# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

**పెనుమూరు, ఏప్రిల్ 7 (ఆంధ్రప్రభ):** అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పెనుమూరు సహకార సంఘము సీఈఓ మురుగన్ ఆధ్వర్యంలో మెగా ఆరోగ్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెనుమూరు ప్రభుత్వ డాక్టర్లు సంధ్యారాణి వారి సిబ్బందిచే పరీక్షలు చేయించి సలహాలు సూచనలు తెలియజేశారు, అనంతరం ప్రజలకు మందులు, మాత్రలు ఔషధాలు, అందించడమైనది. ఈ కార్యక్రమానికి జిల్లా విభాగ సహకార శాఖాధికారిణి వనజ హాజరయ్యారు, సీఈఓ మురుగన్, పిఐసి ప్రసాద్, ఆడిటర్ రమణయ్య, విద్యాశాఖ సుధాకర్, సంఘ సిబ్బంది పాల్గొనడమైనది.

సూర్య
www.suryaa.com
08 Apr 2025 - Page 7

## CHITTOOR చిత్తూరు

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి



**పెనుమూరు మేజర్ న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా పెనుమూరులోని స్థానిక సింగల్ విండో కార్యాల యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జిల్లా విభాగ సహకార సంఘ శాఖ అధికారి వనజ అన్నారు. సోమవారం పెనుమూరులోని సింగల్ విండో కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఆమె అన్నారు. అనంతరం సింగల్ విండో కార్యాలయం ఆవరణలో ఉచిత చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యాధికారి సంధ్య రోగులకు ఉచితంగా చికిత్సలు చేపట్టి వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిగల్ విండో కార్యాలయం సీఈఓ మురుగన్, పి ఐ సి ప్రసాద్, ఆడిటర్ రమణయ్య, విద్యాశాఖ సుధాకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి

# రోగులకు మందులు పంపిణీ



మందులు అందిస్తున్న అధికారులు

పెనుమూరు(కార్వేటినగరం): సహకార సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. పెనుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్యా రాణి మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా సహకార శాఖాధికారి వనజ హాజరయ్యారు. సీఈఓ మురుగన్, పీఐసీ ప్రసాద్, ఆడిటర్ రమణయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

**పెనుమూరు:** పెనుమూరు సింగిల్‌విండో సొసైటీ ఆఫీస్ వద్ద డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రత్యేక మెగా వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు, మాత్రలు పంపిణీచేశారు. జిల్లా సహకారశాఖ అధికారిణి వనజ, సొసైటీ సీఈవో మురుగన్, సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి సి.ప్రసాద్, ఆడిటర్ రమణయ్య, విద్యాశాఖ అధికారి సుధాకర్, పలువురు వైద్య, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏప్రిల్ 12 న స్వచ్చ-ఆంధ్ర మరియు స్వర్ణ –ఆంధ్ర కార్యక్రమము: జిల్లా సహకార కార్యాలయము




:::





23.04.2025 తేదిన చిత్తూరు ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘము, గంగాసాగరము, చిత్తూరు మండలము నందు జరిగిన అవగాహన కార్యక్రమము






అగరంరామకృష్ణ



గంగవరం



సదుం



గంగాధర నెల్లూరు



RJP Creations
Reporter

District News
Chittoor

Mee 24 News

**సహకార సంఘాలను బలోపేతం చేయడానికే..**
**రైతులకు విరివిరిగా రుణాలు : డీసీసీబీ సీఈఓ**

గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని పిఎసీఎస్ కార్యాలయ ఆవరణలో బుధవారం సహకార సంఘంలోని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డీసీసీబీ సీఈఓ శంకర్ బాబు మాట్లాడుతూ.. సహకార సంఘాలను బలోపేతం చేయడానికే రైతులకు విరివిరిగా రుణాలు అందిస్తున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మేనేజర్ మహేష్, సీఈఓ విజయ్ కుమార్ రెడ్డి, ఏవో భవాని, సూపర్వైజర్ మాబుని, స్టాఫ్ అసిస్టెంట్ మునుస్వామి, వీఆర్వో లోకనాథం, సిబ్బంది హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

ముదరందొడ్డి



పూతలపట్టు మరియు ఎర్రచెరువుపల్లే






అరగొండ

రామకుప్పం



పుంగనూరు



పెద్దపంజాణి



బయప్పగారిపల్లి



పాలసముద్రం



దిగువమాఘం




చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చిత్తూరు వారి సౌజన్యంతో
యాదమరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు
జిల్లా కలెక్టర్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు
అవగాహన సదస్సు
స్వాగతం.... సుస్వాగతం...!!
: 24-04-2025



నగరి

# రుణాలపై రైతులకు అవగాహన



నగరి: మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి



పాలసముద్రం: మాట్లాడుతున్న ఏఓ

నగరి: రుణాల మంజూరు విధానంపై గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం పర్సన్ ఇన్ చార్జి కేపీఆర్ కుమార్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సంఘంలో రైతులు రుణాలు ఎలా పొందాలి, ఎలాంటి హామీ పత్రాలు సమర్పించాలలో సవివరంగా ఆయన తెలియజేశారు. రైతులకు ఇస్తున్న వివిధ రుణాలు, వారికి ఉపయుక్తమైన పథకాల గురించి బ్రాంచ్ సూపర్‌వైజర్ శ్రీకాంత్ తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్ మాట్లాడుతూ, సంఘంలో తక్కువ వడ్డీలకు పంట రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. సీఈఓ తులసిపిళ్లై సంఘం నిర్వహించే పెట్రోలు బంకు, జనరిక్ మందుల షాపుల గురించి మాట్లాడారు.. 50 నుంచి 90 శాతం వరకు తగ్గింపు ధరలతో పట్టణ, గ్రామీణ ప్రజలకు జనరిక్ మందులు ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు కుమార్ నాయుడు, సిబ్బంది తనికాచలం, లేపాక్షి, కార్తిక్, దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

**రుణాలను సద్వినియోగం చేసుకోండి**

పాలసముద్రం: మండలంలోని సహకార బ్యాంకులో రైతులకు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా రాణించాలని డీసీసీబీ సూపర్‌వైజర్ మాబు, మండల వ్యవసాయాధికారి ఢిల్లీ ప్రసాద్ తెలిపారు. గురువారం సింగిల్ విండో ఆవరణలో సీఈఓ వెంకటముని ఆధ్వర్యంలో సహకార సంఘాల రైతులకు రుణాలు, ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ.. మండల పరిధిలో భూములు కలిగిన ప్రతి రైతుకు, బంగారంపై సహకార సంఘం ద్వారా అన్ని రకాల రుణాలు తీసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సభ్యులు, రైతు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# పీఏసీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోండి

యాదమరి, న్యూస్‌టుడే: పీఏసీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సీఈవో గుణశేఖర్ రైతులకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక యాదమరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్‌చార్జి అధికారిణి సులోచన, వ్యవసాయశాఖ ఏడీఏ ఉమ, ఏవో చరిత, డీసీసీబీ గిరింపేట బ్రాంచి సూపర్‌వైజర్ ధనంజయరెడ్డి పాల్గొన్నారు. పాలసముద్రంలో డీసీసీబీ పర్యవేక్షకులు మాబుని, నగరిలో ఇన్‌చార్జి కుమార్ అవగాహన సదస్సులు నిర్వహించారు.

చంద్రశేఖరపురం

# డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఏప్రిల్ 24**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రం లోని డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో చంద్రశేఖరపురం పిఎసిఎస్ ఏవో ఆఫీస్ నందు సొసైటీ పి ఐ సి ఎం బాబు, సీనియర్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం జరపడం జరిగినది. సొసైటీ నందు రైతులు రుణాలు ఎలా పొందాలి, వారికి సొసైటీ నుంచి ఎన్ని రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయో, రుణాల కొరకు రైతులు ఎలాంటి హామీ పత్రాలు సొసైటీ వారికి సమర్పించాలి అనే విషయంపై బంగారుపాళ్యం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవాత్సవ వివరించారు.ఏ డి ఏ ఉమా, ఏవో చిట్టి బాబు, చంద్రశేఖం పురం పిఎసిఎస్ పి ఐ సి ఎం. బాబు, బంగారుపాలెం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవత్సవ, సూపర్వైజర్ రాజశేఖర్, సీఈఓ కే. రామ్మూర్తి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఎం. నాగరాజు నాయుడు, శెట్టేరి పంచాయతీ సర్పంచ్ అనిల్ కుమార్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రెవెన్యూ డిపార్ట్మెంట్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

గుడుపల్లి

సాక్షి

# రైతులకు విరివిగా రుణాలు



**రైతులకు అవగాహన కల్పిస్తున్న నాగరాజు**

**గుడుపల్లె:** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన రుణాలను సహకార సంఘం బ్యాంకులో అందించాలని జిల్లా సహకార సంఘం ఇన్‌స్పెక్టర్ మురళీ మోహన్ తెలిపారు. గురువారం స్థానిక సహకార బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు సాగు చేసిన పంటలను గుర్తించి, వారికి అవసరమైన రుణాలు అందిస్తామన్నారు. సహకార బ్యాంకుల్లో రైతులకు ఏఏ రుణాలు ఇస్తారో వాటి ఉపయోగాలపై తెలియజేశారు. అగ్రికల్చర్ రుణాలు తీసుకునేందుకు రైతులకు కావలసిన హామీ పత్రాలను అందించారు. ఏఓ నాగరాజు, సింగిల్‌విండో సీఈఓ దిలీప్ రామమూర్తి, డీసీసీబీ సూపర్‌వైజర్ జయప్రకాష్ రైతులు పాల్గొన్నారు.

25/04/2025 | Chittoor(Palamaner) | Page : 11
Source : https://epaper.sakshi.com/



చేశారు.

# బంగారుపాలెం డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

బంగారుపాలెం ఏప్రిల్ 24. మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం చంద్రశేఖరపురం పిఎసిఎస్ ఏవో ఆఫీస్ నందు సొసైటీ పి ఐ సి ఎం బాబు, సీనియర్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ సొసైటీ నందు రైతులు రుణాలు ఎలా పొందాలి, వారికి సొసైటీ నుంచి ఎన్ని రకాల రుణాలు అందుబాటులో ఉన్నాయో, రుణాల కొరకు రైతులు ఎలాంటి హామీ పత్రాలు సొసైటీ వారికి సమర్పించాలి అనే విషయంపై బంగారుపాళ్యం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవాత్సవ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ ఉమా, ఏవో చిట్టిబాబు, చంద్రశేఖరపురం పిఎసిఎస్ పి ఐ సి ఎం. బాబు, బంగారుపాలెం డిసిసి బ్రాంచ్ మేనేజర్ రాజు శ్రీవత్సవ, సూపర్వైజర్ రాజశేఖర్, సీఈఓ కే. రామ్మూర్తి, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఎం. నాగరాజు నాయుడు, శెట్టేరి పంచాయతీ సర్పంచ్ అనిల్ కుమార్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రెవెన్యూ డిపార్ట్మెంట్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

వి.కోట



సోమల



పలమనేరు



నింద్ర



గుడిపాల

# రుణాలను సద్వినియోగం చేసుకోండి

**గుడిపాల:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం పర్సన్ ఇన్‌చార్జ్ కేవీ ఆర్ కుమార్, వ్యవసాయాధికారి మాధవి అన్నారు. సహకార సంఘంలో శుక్రవారం రైతులకు రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ సహకార సంఘంలో రైతులు రుణాలు ఎలా పొందాలి? ఎలాంటి హామీ పత్రాలు సమర్పించాలో వివరంగా వారికి తెలియజేశారు. రైతు సేవా కేంద్రంలో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్లు గ్రామాల్లోని రైతులకు ఈ విషయంపై తెలియజేయాలన్నారు. భూములు కలిగిన రైతులకు బంగారంపై కూడా రుణాలు ఇవ్వనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సీఈఓ పట్టాభి, బ్యాంక్ సూపర్ వైజర్ ధనంజయరెడ్డి, సిబ్బంది సెల్వం, జితేంద్ర, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న కుమార్

తవణంపల్లి



కుప్పం



చౌడేపల్లి మరియు సోమల

# రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న పర్సన్ ఇన్‌చార్జి ఆరీఫుల్లా



సోమలలో మాట్లాడుతున్న సీఈవో రెడ్డెప్ప

చౌడేపల్లె, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి): రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వనున్నట్లు పర్సన్ ఇన్‌చార్జి అధికారి ఆరీఫుల్లా అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆయన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇతర బ్యాంకుల కంటే తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులు సహకార సంఘం సభ్యులుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

● కల్లూరు: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి రైతులకు విరివిగా పంట రుణాలు అందించనున్నట్లు పులిచెర్ల పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హరికృష్ణ, మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ తెలిపారు. పులిచెర్ల పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం వ్యవసాయ రుణాలపై డీసీసీ బ్యాంకు ఖాతాదారులు, రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరా పంట సాగుకోసం రూ.85 వేలు 7 శాతం వడ్డీతో మంజూరు చేస్తామన్నారు. ఒక్కో రైతుకు అధికంగా రూ.3 లక్షల వరకు పంట రుణాలు అందుతాయని తెలిపారు. బోరు, మోటారు, పైపులైన్ల కోసం రుణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటరమణ, ధనంజయనాయుడు, నజీర్, రవీంద్రారెడ్డి, గురప్ప, ప్రభాకర్, సర్పంచ్ రాణి, కల్లూరు డీసీసీ బ్యాంకు సూపర్‌వైజర్ వెంకట్రమణ, పులిచెర్ల పీఏసీఎస్ సీఈవో సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు.

● సోమల: సోమల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నుంచి అర్హులైన ప్రతి రైతుకు రుణాలు అందజేస్తామని సీఈవో చిన్నరెడ్డెప్ప తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో సంఘ సభ్యులకు, రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రుణాలు పొందేందుకు, తిరిగి చెల్లింపుపై పలు సూచనలు చేశారు. సమావేశంలో ఏవో సుధాకర్, ఏఎంసీ కార్యదర్శి సరళాదేవి, పర్సన్ ఇన్‌చార్జి ఈ.రెడ్డెప్ప, టీడీపీ నాయకులు శివశంకర్, మహేంద్రబాబు, రైతుసేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పెనుమూరు

# రుణాలపై రైతులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న పర్సన్ ఇన్‌చార్జి ప్రసాద్

పెనుమూరు, ఏప్రిల్ 25 (ఆంధ్రజ్యోతి) : మండల ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో శుక్రవారం రైతులకు రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పర్సన్ ఇన్‌చార్జి ప్రసాద్ మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కన్నా సులభతరంగా డీసీసీబీ బ్యాంకుల్లో రైతులు రుణాలు పొందవచ్చని తెలియజేశారు. వ్యవసాయశాఖ ఏడీఏ ఉమావాణి, ఏవో శ్రీనివాసులు, డీసీసీబీ బ్యాంకు మేనేజరు, సీఈవో మురుగన్, రైతులు పాల్గొన్నారు.

చవటగుంట

ఆంధ్రప్రభ

# డీసీసీబీ రుణాల మంజూరుపై అవగాహన సదస్సు




రుణాల మంజూరుపై అవగాహన కల్పిస్తున్న సీఈఓ రమేష్

**వెదురుకుప్పం, ఏప్రిల్ 25 (ఆంధ్రప్రభ) :** డిసిసిబి ద్వారా రుణాల మంజూరు పై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం చవట గుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం దగ్గర నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఐసి ఎం బాబు హాజరై రైతులకు రుణాల మంజూరు విషయం క్లుప్తంగా వివరించారు. డిసిసిబి ద్వారా పొందే రుణాలను రైతులు వ్యవసాయ రంగానికి ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి వనిత మాట్లాడుతూ మండలంలో ఉన్న చవట గుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రుణాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుణాలు కావాలనుకున్న రైతులు చవట గుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి వచ్చి పూర్తిస్థాయిలో వివరాలను తెలుసుకోవాలని సీఈవో రమేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ సురేష్ బాబు, డిసిసిబి సూపర్వైజర్ సుధీర్ కుమార్, సహకార సంఘ కార్యాలయ సిబ్బంది దామోదర్ రెడ్డి మునస్వామి, దేవిక, బాలయ్య, వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

కార్వేటినగరం




బైరెడ్డిపల్లి



శ్రీరంగరాజపురం



కోసలనగరం



ఐరాల




పులిచెర్ల



ఆంధ్రప్రభ

# సహకార సంఘాల సేవలు రైతులు వినియోగించుకోవాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎర్రంరెడ్డి తదితరులు

**రొంపిచెర్ల, ఏప్రిల్ 24 (ఆంధ్రప్రభ) :** సహకార సంఘ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ/పీఐసీ ఎన్.వి హరిక్రిష్ణ, సహకార మాజీ సీఈఓ ఎర్రంరెడ్డి తెలిపారు. గురువారం రొంపిచెర్ల సహకార సంఘంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములు కలిగిన రైతులకు వివిధ రకాల రుణాలు అందించడం జరుగుతోందని అన్నారు. సీఎస్సీ ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సుధారాణి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అందిస్తున్న ఇన్ పుట్ సబ్సిడీలను, విత్తనాలను, ఎరువులు రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చీఫ్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్ నాయుడు, సూపర్వైజర్ రెడ్డి శ్రావణ్, రిటైర్డ్ సీఈఓ ఎర్రం రెడ్డి, సిబ్బంది, సహకార సంఘం, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.


25/04/2025 | Chittoor | Page : 2
Source : https://epaper.prabhanews.com

# ఈ - పిఎసిఎస్ పనితీరు అవకాశాలు మరియు సవాళ్లు అనే అంశంపై

# 9- 4- 2 0 2 5 వ తేదీన జరిగిన శిక్షణ కార్యక్రమము




అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ కడప వారి ఆధ్వర్యంలో కడప ప్రధాన కార్యాలయంలో సమావేశ మందిరము నందు ఈ పిఎసిఎస్ పనితీరు అవకాశాలు మరియు సవాళ్లు అనే అంశముపై 9- 4- 2 0 2 5వ తేదీన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ముఖ్య కార్యనిర్వహణ అధికారులకు వర్క్ షాపు జరిగినది. ఈ సందర్భంగా జరిగిన వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముందుగా డి.పి.డి.ఎమ్ పి.డి.సి విభాగం వారు మాట్లాడుతూ జిల్లాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు దాదాపు ఈ పిఎసిఎస్ లుగా వచ్చినది. కావున జిల్లాలోని ముఖ్య కార్యానిర్వహణ అధికారులు ఈపిఎస్ఎస్ పనితీరు అవకాశాలు మరియు సవాలపై శిక్షణా కార్యక్రమం మరియు వర్క్షాప్ నందు అన్ని విషయములను తెలుసుకొని ఈపిఎసిఎస్ పనితీరు మెరుగు పరుచుకొనవలెనని తెలిపియున్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి కడప వారు శ్రీ సురేష్ కుమార్, ఈ కార్యక్రమంలో ఈపీఎసిఎస్ పనితీరుపై ప్రతి అంశముపై విపులముగా వివరించడం జరిగినది అనంతరం శిక్షణ కార్యక్రమం ముగించడం జరిగినది.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యుల ఈ కేవైసీ నిబంధనలు పై అవగాహన కల్పించుట అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమము

## తేది: 15-04-2025




అంతర్జాతీయ సహకార సంవత్సరము 2 0 2 5 సందర్భంగా తేది: 15-04-2025న కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్., కడప వారి ఆధ్వర్యంలో కడప ప్రధాన కార్యాలయం సమావేశం మందిరం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యుల ఈ కేవైసీ నిబంధనలు పై అవగాహన కల్పించుట అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమము వ్యవసాయ సహకార సంఘాల ముఖ్య కార్యనిర్వహణ అధికారులకు వర్క్ షాపు జరిగినది. ఈ సందర్భంగా జరిగిన వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముందుగా సీ.ఈ.వో., కడప జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, కడప వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల యొక్క ఈ కేవైసీ పూర్తి చేయవలెనని తెలిపియున్నారు. ఈ అంశముపై సహకార సంఘాల రిజిష్టారు వా రు కూడా ఆదేశాలు జారీ చేసి ఉన్నారని తెలిపియున్నారు. ఈ సందర్భంగా జరిగిన వర్క్ షాప్ నందు డి.పి.డి.ఎమ్., పి. డి. సి విభాగము వారు ఈ కేవైసీ పై అవగాహన నందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యులు

యొక్క ఆధార్ కార్డు అన్ని వివరములు మొబైల్ నెంబరు అడ్రసు మొదలగు, వాటి వివరములను నమోదు చేయవలెనని మరియు మొబైల్ నెంబరు ఆధార్ కార్డు అనుసంధానము చేసుకొనవలెనని తెలిపియున్నారు. ఈ విషయంపై ముఖ్య కార్యనిర్వహణ అధికారులు, సంఘము యొక్క సభ్యులకు అవగాహన కల్పిస్తూ పై వివరములు ఈ పిఎసిఎస్ భాగంగా నమోదు చేయవలెనని తెలిపియున్నారు. దీనివలన సభ్యుల వివరములు పొందపరచటం వలన రుణ మంజూరు విషయంలో ఓటు హక్కు కల్పించుట మొదలగు అంశములపై సులభతరంగా ఉంటుందని తెలిపియున్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం ముగించడం జరిగినది.

## సహకారసంఘాలలో/సహకార కార్యాలయములలో

## 'స్వచ్ఛఆంధ్ర - స్వర్ణఆంధ్ర'కార్యక్రమాలు :: వై.యస్.ఆర్.జిల్లా, కడప

## తేదీ: 19-04-2025





అంతర్జాతీయ సహకార సంవత్సరము 2025ను పురస్కరించుకొని చేపట్టవలసిన కార్యక్రమాలకు ఉద్దేశించిన జిల్లా ప్రణాళిక జిల్లా కలెక్టర్, కడప వారు ఆమోదించడము జరిగినది. ఏప్రిల్ 2 0 2 5 నెలలో మూడవ శనివారం అయినా 19-4-2025వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము భాగంగా ఈ చెక్ కాన్సెప్ట్ కమ్యూనికేషన్ కీపింగ్ ఎలక్ట్రానిక్ వేస్ట్ ఇన్ డిస్పోసింగ్ థెం అండ్ సైంటిఫికల్ అనే అంశముపై కడప జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఏడురోడ్ల కూడలి నందు ఉదయం 7:45 గంటలకు ర్యాలీ నిర్వహించడం అయినది ఈ ర్యాలీలో జిల్లా సహకార శాఖ అధికారి వారు శ్రీ జె. సురేష్ కుమార్

గారు మరియు సహకార సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కార్యాలయాల్లో మరియు సహకార శాఖ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని చేసి అందరూ పాల్గొని విజయవంతము చేయబడినది.

- **Atloor PACS**



- **B.Koduru PACS**



- **BRAHMANAPALLI PACS**



- **CHINNAKUDALA PACS**




- **CHINTHALLAMADUGUPALLI PACS**



➢ **GADDAMVARIPALLI PACS**




➢ **KOTHAKOTA PACS**



➢ **MUDDANURU PACS**



- **NAGIREDDIPALLI PACS**




- **NALLINGAYAPALLI PACS**



- **NARASAPURAM PACS**



➢ **Porumamilla PACS**



➢ **SOMIREDDIPALLI PACS**



➢ **THIPPALURU PACS**



- **VELLATUR PACS**



**File No.DCO/5/2023-SI(C)-DCOKRNL**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

సహకార శాఖ

| | |
|---|---|
| శ్రీ ఎన్ .రామాంజనేయులు | కమిషనరు మరియు సహకార సంఘముల |
| యమ్.కాం ,ఎల్ఎల్.బి., హెచ్ .డి.సి.యం., | రిజిస్ట్రారు ఆంధ్ర ప్రదేశ్, |
| జిల్లా సహకార అధికారి, | గుంటూరు వారికి |
| కర్నూలు వారి నుండి. | |

<u>Rc.No.1099-2023-C, Dt.08.05.2025.</u>

అయ్యా !

విషయం: సహకార శాఖ – కర్నూలు జిల్లా -IYC-2025 (అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025)-జిల్లా సహకార సంఘముల అభివృద్ధి కమిటీ (DCDC) ద్వారా, జిల్లా స్థాయిలో వేడుకలు నిర్వహించుట-ఏడాది పొడవునా, నెల వారీగా కార్యాచరణ ప్రణాళిక – ఏప్రిల్, 2025 – కార్యాచరణ నివేదిక -సమర్పించుట -గరించి.

సూచిక: 1) శ్రీ సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గంటూరు వారి File No: AGC06/13034/5/2025-PAC SEC CCRCS, Dated: 20.01.2025.

&&&&&

ఇందుమూలంగా సమర్పించునది ఏమనగా, సూచిక నందు శ్రీయుత సహకార కమీషనర్, మరియు సహకార సంఘాల రిజిస్ట్రార్, ఆంధ్ర ప్రదేశ్, గంటూరు వారు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా , సంవత్సరము పొడవునా నిర్వహించవలసిన కార్యాచరణ ప్రణాళిక IYC -2025 జిల్లా స్థాయి కమిటీ ద్వారా, జిల్లా కలెక్టర్ వారి ఆమోదము తీసుకోమని సూచనలు ఇచ్చినారు.

.

**అంతర్జాతీయ సహకార సంవత్సరం (IYC)-2025**, సందర్భంగా ఏప్రిల్ నెలలో ఈ క్రింది కార్యక్రమాలు **జరిగినవి**: జిల్లాలోని ఆదోని డివిజన్ పరిధిలో **హొళగుంద** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం , **గోనెగొండ్ల** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ప్రజలకు అందుబాటులో చలివేంద్రం ఏర్పాటు చేసి, త్రాగునీరు అందించడం జరిగింది.




గోనెగండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార
vivo V20 Pro

“స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర” 3 వ శనివారం నందు నిర్వహించిన కార్యక్రమం లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు ( E-Waste) జిల్లా సహకార అధికారి, కర్నూలు, జిల్లా మరియు జిల్లా సహకార తనిఖీ అధికారి, & విభాగేయ సహకార అధికారి, కర్నూలు/ ఆదోని వారి కార్యాలయాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.19.04.2025 న పాల్గొనడం జరిగింది. ఎలక్ట్రానిక్ వేస్ట్ సంబంధించిన అంశాలను జిల్లా సహకార అధికారి గారు, జిల్లా సహకార అధికారి సిబ్బందికి కులంకషంగా వివరించినారు. ఎలక్ట్రానిక్ వేస్ట్ వ్యర్థాల ద్వారా ఎదురయ్యే పరిణామాల గురించి వివరించినారు. ఆఫీస్ స్టాఫ్ తో నిర్వహించినప్పటి దృశ్యములు తేది 19-04-2025.













**<u>విభాగేయ సహకార అధికారి, కర్నూలు</u>**



**<u>పర్సనల్ ఇన్చార్జ్, ది కర్నూల్ అర్బన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్., కర్నూల్</u>**





**పసుపుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం**






ఆలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





<u>ఆస్పరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం</u>





మారెళ్ళ అశోక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం





ఎన్ .రామాంజనేయులు
జిల్లా సహకార అధికారి,
కర్నూలు.

Digitally Signed by Nettem
Ramanjaneyulu
Date: 08-05-2025 17:27:49
Reason: Approved

**2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా నంద్యాల జిల్లా కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ వారి ఆధ్వర్యములో బేతంచెర్ల శాఖ నందు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన కార్యక్రమము**

**"అంతర్జాతీయ సమితి"** వారు 2025 సంవత్సరమును **"అంతర్జాతీయ సహకార సంవత్సరము"** గా ప్రకటించినందున ఈ రోజు అనగా 11-04-2025వ తేదీన నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ వారు మరియు శాంతిరాం హాస్పిటల్స్ వారు సంయుక్త సహకారంతో బేతంచెర్ల శాఖ నందు ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడమైనది. ఈ మెడికల్ క్యాంపు నందు 100 మంది పైగా ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడమైనది. మెడికల్ క్యాంపునకు విచ్చేసిన డాక్టర్లు ఈ క్యాంపుకు హాజరైన ప్రజలకు వివరంగా తమ ఆరోగ్య పరిస్థితిని తెలియజేయడం జరిగినది. ప్రజలు ఆరోగ్యంగా ఉండుటకు గాను డాక్టర్లు సలహాలు అందజేశారు. ఆరోగ్య పరీక్షల్లో తీవ్రతగా వున్న గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్న వారిని శాంతిరాం హాస్పిటల్ నందు ఉచిత ఆపరేషన్, మందులు అందించబడునని శాంతిరాం హాస్పిటల్ డాక్టర్ షా వలి గారు తెలిపారు.

ఈ కార్యక్రమములో నంద్యాల జిల్లా సహకార శాఖాధికారి శ్రీ యం.వెంకట సుబ్బయ్య గారు, కోవెలకుంట్ల బ్యాంక్ అధ్యక్షులు శ్రీ సముద్రాల శ్రీనివాసులు గారు, బేతంచెర్ల రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ వీరా రెడ్డి గారు, శ్రీ మారం విష్ణు మోహన్ గారు, బేతంచెర్ల ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ వి.యస్.మారుతి కృష్ణన్ గారు, నంద్యాల జిల్లా సహకార శాఖ విద్యాధికారి శ్రీ యన్.నరసింహా రెడ్డి గారు మరియు కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ సి.ఇ.ఓ. శ్రీ కృష్ణమూర్తి గారు, బ్యాంక్ మేనేజర్ శ్రీ సతీష్ కుమార్ గారు, బ్యాంక్ సిబ్బంది శ్రీ వినయ్ గారు, శ్రీ ప్రవీణ్ గారు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమములో పాల్గొన్న నంద్యాల జిల్లా సహకార శాఖాధికారి శ్రీ యం.వెంకట సుబ్బయ్య గారు మాట్లాడుతూ 2025 సంవత్సరము అంతర్జాతీయ సహకార సంవత్సరముగా ప్రటించినందున ఇందులో భాగంగా ఈ రోజు కోవెలకుంట్ల టౌన్ బ్యాంక్ మరియు శాంతిరాం హాస్పిటల్ వారు సంయుక్త సహకారంతో బేతంచెర్ల శాఖ నందు మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు వారిని అభినందించారు. ఈ అవకాశాన్ని బ్యాంక్ ఖాతాదారులు మరియు పట్టణ ప్రజలు ఉపయోగించుకొనవలసినదిగా కోరినారు. ఇదేవిధంగా నంద్యాల జిల్లాలో మిగిలిన సహకార సంఘాల వారు కూడా మెడికల్ క్యాంపులు నిర్వహించవలసినదిగా విజ్ఞప్తి చేసినారు. తదుపరి కోవెలకుంట్ల బ్యాంక్ అధ్యక్షులు శ్రీ సముద్రాల శ్రీనివాసులు గారు మెడికల్ క్యాంపుకు విచ్చేసిన గౌరవ ఆహ్వానితులందరికి ధన్యవాదములు తెలియజేశారు.

**యం. వెంకట సుబ్బయ్య,**
**జిల్లా సహకార అధికారి,**
**నంద్యాల.**

Digitally Signed by M
Venkata Subbaiah
Date: 08-05-2025 16:12:24
Reason: Approved



2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా
11-04-2025 వ తేదీన నంద్యాల జిల్లా కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ మరియు
శాంతిరాం హాస్పిటల్ వారు సంయుక్తంగా బేతంచెర్ల శాఖ నందు ఏర్పాటు చేసిన మెడికల్
క్యాంపును ప్రారంభిస్తున్న నంద్యాల జిల్లా సహకార శాఖాధికారి శ్రీ వెంకట సుబ్బయ్య గారు



2025 సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భముగా
11-04-2025 వ తేదీన నంద్యాల జిల్లా కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ బ్యాంక్ మరియు
శాంతిరాం హాస్పిటల్ వారు సంయుక్తంగా బేతంచెర్ల శాఖ నందు ఏర్పాటు చేసిన
మెడికల్ క్యాంపు నందు వైద్య పరీక్షలు నిర్వహించుచున్న డాక్టర్లు

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో జిల్లా కలెక్టర్ వారు ఆమోదించిన క్యాలండర్ సంవత్సరంలో భాగంగా ఏప్రిల్ 3 వ తేదీన జిల్లాలోని కేంద్ర సహకార బ్యాంకు, జిల్లా సహకర మార్కెటింగ్ సొసైటీ మరియు వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలి వెంద్రమును ప్రారంబించబడినది.

<u>ఎ.డి.సి.సి బ్యాంకు వారి అద్వర్యంలో</u>




<u>డి.సి.యం.యస్ వారి అద్వర్యంలో</u>



## బుక్కరాయసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము వారి అద్వర్యంలో




## తొండపాడు, మామడూరు, క్రిష్టిపాడు  ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము వారి అద్వర్యంలో






అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో జిల్లా కలెక్టర్ వారు ఆమోదించిన క్యాలండర్ సంవత్సరం లో భాగంగా ప్రపంచ ఆరోగ్య దినం (ఏప్రిల్ 7 వ తేది ) నినాదం " **<u>సంపదలు ఎన్ని ఉన్నా ఆరోగ్యం లేకపోతే నిండుసున్నా... ఆరోగ్యమే మహాభాగ్యం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం"</u>** ను అనుసరించి జిల్లాలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘుము **<u>అద్వర్యంలో</u>** ర్యాలీలు అనంతపురము జిల్లా DM&HO గారి సహకారంతో నిర్వహించాడమైనది.

**<u>బుక్కరాయసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘుము వారి అద్వర్యంలో</u>**









**క్రిష్టిపాడు  ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము వారి అద్వర్యంలో**




**జిల్లా సహకార అధికారిని కార్యాలయం, అనంతపురము**

స్వర్ణ ఆంధ్ర 2047 సంకల్పంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా e-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్దతుల్లో రీసైకిల్ చేయడం' నినాదం తో జిల్లాలోని జిల్లా సహకార అధికారి వారి కార్యాలయంతో పాటు వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో e-వ్యర్థాల సేకరణ మరియు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (SASA) ది.19.04.2025 న నిర్వహించాడమైనది.




2025
International
Cooperatives
World
District


వ్యవసాయ సహకార
పరపతి సంఘం లి.




GPS Map Camera
Atmakur, Andhra Pradesh, भारत
J9w5+637, Kalyandurgam Rd, Atmakur, Andhra Pradesh 515751, भारत
Lat 14.645845° Long 77.357765°
19/04/2025 11:00 AM GMT +05:30
Google

అంతర్జాతీయ సహకార సంవత్సరం - 2025 (IYC-2025) లో భాగంగా అనంతపురము జిల్లా జిల్లా వ్యవసాయ అధికారిని వారి అద్వర్యంలో భుసార పరిక్షలు ఏప్రిల్ 24 నుండి మే 25 వ తేది వరకు గ్రామాలలో భుసార పరిక్షలు నిర్వహించే కార్యక్రమములో జిల్లాలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల సభ్యుల భూముల భుసార పరీక్షా నిర్వహించుటకు వారికి శిక్షణ తరగతులు నిర్వహించి మరియు వారి భూ పరిక్షలు నిర్వహించాడమైనది.

**రాచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో జరిగిన శిక్షణ కార్యక్రమము**




# భూసార పరీక్షల ఆధారంగా పంటలు సాగు చేస్తే మంచి దిగుబడులు

**– భూసార పరీక్షల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించేలా తనకు అవగాహన కల్పించి సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు భూసార పరీక్షల వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో భూసార పరీక్షలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూసార పరీక్షల అధికారి శ్రీనాథ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శశికళ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భూసార పరీక్షల ద్వారా భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించాలన్నారు. సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. వేసవిలో మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలను ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పరీక్ష విశ్లేషణ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లాలోనే రైతు సేవా కేంద్రాల పరిధిలో మట్టి నమూనాలను సేకరించే ప్రక్రియ మొదలుపెట్టడం జరిగిందన్నారు. మట్టి నమూనాలు గట్ల వెంట



ఎరువులు చల్లిన ప్రదేశాల్లో తీయరాదనీ, పొలంలో 4 నుంచి 8 చోట్ల మట్టిని తీయాలన్నారు. 15 సెంటీమీటర్లు గుంత తీయాలనీ, పైనుండి కిందకు ఒకే మందంతో సేకరించాలన్నారు. భూమిలో నత్రజని భాస్వరం పొటాషియం ఎంత ఉందనేది పరీక్షిస్తారనీ, వాటిని బట్టి ఎరువులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి రోషన్ జమీన్, సీఈవో ఆర్ శ్రీనివాసులు ఏ ఈ ఓ మురళీకృష్ణ విహెచ్ఎ శివశంకర్ రాచనాపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బుక్కరాయసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో జరిగిన శిక్షణ కార్యక్రమము



Yuvatharam Telugu Daily RNI APTEL/2023/88231
యువతరం
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
తెలుగు దినపత్రిక
epaper.yuvatharamnews.com
29 Apr 2025 - Page 5

## భూసారం పెరిగి దిగుబడి సాధించేందుకు కృషి చేద్దాం







### రైతు సోదరులతో భూసార పరీక్ష ప్రయోగశాల

### వ్యవసాయధికారి శ్రీనాథ్ రెడ్డి

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 28 యువతరం న్యూస్: భూమిలోని పోషకాలను గుర్తించి సరిపడా ఎరువులను వినియోగించేలా అన్నదాతలకు అవగాహన కల్పించి సాగు ఖర్చులు తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించినట్లు అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లోని రైతులకు వేసవిలో మట్టి నమూనాలను సేకరించి వాటి ఫలితాలను ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పరీక్షా విశ్లేషణ పత్రాలను అందజేయనుంది ఇప్పటికే జిల్లాలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో మట్టి నమూనాలు సేకరణ ప్రక్రియ మొదలుపెట్టడం జరిగింది మండలంలో 780 మట్టి నమూనాలను సేకరించడం జరుగుతుంది 14 రెవెన్యూ గ్రామాల పరిధిలో నమూనాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు మట్టి నమూనాలను గట్లు వెంట ఎరువులు చల్లిన ప్రదేశంలో కాలువలు పారే ప్రదేశాల్లో తీయరాదు పొలంలో నాలుగు నుంచి ఎనిమిది చోట్ల మట్టిని తీయాలి భూమి పై భాగంలోని చెత్తాచెదారాన్ని తొలగించి వి ఆకారంలో 15 సెంటీమీటర్లు గుంత తీయాలి పై నుండి కిందకు ఒకే మందంతో సేకరించాలి అలా పొలంలోని మట్టిని సేకరించి దానిని కలపాలి అనంతరం క్వార్టర్ ఇన్ పద్ధతిలో అరకిలో మిగిలేలా చేసి దానిని కవర్లో వేయాలి మట్టిని ప్రయోగశాలలో నేల రంగు స్వభావం ఉదజని సూచిక లవణ పరిమాణం సేంద్రీయ కర్బనం నత్రజని భాస్వరం పొటాషియం ఎంత ఉందనేది పరీక్షిస్తారు అలాగే మట్టిలోనే సూక్ష్మపోషకాలను గుర్తిస్తారుతెలియజేశారు.రైతులు ఎంత మోతాదులో ఎరువులు వినియోగించాలో తెలియజేసే పత్రాన్ని రైతులకు అందజేస్తారు అని వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈవో వసిస్తా మండల వ్యవసాయ అధికారి శ్యాంసుందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ కుమార్ ఉద్యానవన విస్తరణ అధికారి ఓబుల పతి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

<u>మరురు్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో జరిగిన శిక్షణ కార్యక్రమము</u>







ఇ.అరుణ కుమారి,

జిల్లా సహకార అధికారి,

అనంతపురము.

**అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భముగా శ్రీ సత్యసాయి జిల్లా నందు ఏప్రిల్ నెల 2025 లో నిర్వహించబడిన కార్యక్రమముల వివరములు**

అంతర్జాతీయ సహకార సంవత్సరమునకు సంబంధించి చేపట్టవలసిన ఐవైసీ క్యాలెండర్ను 10.02.2025 న జరిగిన డి సి డి సి మీటింగ్ నందు శ్రీయుత జిల్లా కలెక్టర్ శ్రీ సత్యసాయి జిల్లా వారు ఆమోదించి ఉన్నారు. దీనిని సంబంధిత జిల్లా శాఖ అధికారులకు, సహకార శాఖ అధికారులకు తదుపరి చర్యల కొరకు పంపించడం అయినది.

దీనిలో భాగంగా ఏప్రిల్ నెల 2025 లో ప్రతిపాదించిన కార్యక్రమములను అనుసరించి డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీస్, హిందూపురం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘముల బలోపేతం లో భాగంగా కంప్యూటరీకరణ పై డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందులో జిల్లా సహకార అధికారి శ్రీ ఆర్ . కృష్ణా నాయక్ గారు, జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీ వి రాజేంద్రప్రసాద్ గారు మరియు జిల్లా సహకార సిబ్బంది యంత్రాంగం అందరూ పాల్గొన్నారు.



అంతేకాకుండా ప్రతి నెల స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మూడవ శనివారం 19.04.2025 న నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ వేస్ట్ నకు సంబంధించి అవగాహన కల్పించడం జరిగినది మరియు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీస్, హిందూపురం నందు పరిసరాలు శుభ్రం చేయడం జరిగినది.





అంతేకాకుండా 10 4 2025 వ తారీఖున పాలసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం యొక్క గోదాములను ప్రారంభించడం జరిగినది. ఇందులో జిల్లా సహకార అధికారి శ్రీకృష్ణ శ్రీ ఆర్ కృష్ణా నాయక్ గారు, అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో శ్రీమతి సురేఖ రాణి గారు, సంఘం అఫీషియల్ పర్సనించార్జ్ శ్రీ వై. వన్నూర్ స్వామి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.





అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయుర్వేదిక్ డాక్టర్ వి. మారుతీ ప్రసాద్ గారిచే 07.04.2025 న అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. డాక్టర్ వి. మారుతీ ప్రసాద్ గారు మాట్లాడుతూ జీవన శైలి వ్యాధులు మరియు వడ దెబ్బ తగిలినపుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సహకార శాఖ అధికారులు మరియు సహకార సంఘముల సిబ్బందికి అవగాహన కల్పించారు. ఇందులో జిల్లా సహకార అధికారి శ్రీ ఆర్ . కృష్ణా నాయక్ గారు, జిల్లా సహకార ఆడిట్ అధికారి శ్రీ వి రాజేంద్రప్రసాద్ గారు, జిల్లా సహకార సిబ్బంది మరియు సహకార సంఘముల యంత్రాంగం పాల్గొన్నారు.



**ఆర్. క్రిష్ణా నాయక్,**

**జిల్లా సహకార అధికారి,**

**శ్రీ సత్య సాయి జిల్లా,**

**పుట్టపర్తి.**